నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

04 గురువారం, జులై 2024 పేజీలు: 08


# రాయచోటి పట్టణంలోని రైతు బజారును పూర్తిగా వినియోగంలోకి తేవాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

రాయచోటి మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని రైతు బజారును పూర్తిగా వినియోగంలోకి తేవాలని... ఇందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ అంశంపై జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారితో బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జేసి సమీక్షించారు. ఈ సందర్భంగా రాయచోటి నందలి రైతుబజారులో ఖాళీగా ఉన్న షాపులను భర్తీ చేయుటకు రోడ్డు సైడ్ ఉన్న చిన్న చిన్న వ్యాపారులను ఆహ్వానించాలన్నారు. టీ కొట్టు, డ్రై ఫ్రూట్స్, ఆయిల్ విక్రేతలు, టైలరింగ్, జనరల్ షాప్ తదితర వ్యాపారాలు చేసుకునే వారిని రైతు బజార్లో షాపులు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని.. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఆసక్తి కలిగిన చిరు వ్యాపారులు ఎవరైనా మాసాపేట లోని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కార్యాలయంలో తమ వివరాలతో దరఖాస్తు సమర్పించవచ్చునని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి టీ త్యాగరాజు పేర్కొన్నారు.

# మోటారు బైకుల దొంగ అరెస్ట్

## 14 మోటార్ బైకులు రికవరీ - వీటి విలువ సుమారు రూ .6లక్షలు

## మీడియా సమావేశంలో సిఐ చంద్రశేఖర్



రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణరావు ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీధర్ పర్యవేక్షణలో అర్బన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ భక్తవత్సలం సిబ్బందితో గాలివీడు మార్గంలోని రింగు రోడ్డులో వెహికల్స్ తనిఖీ చేస్తుండగా బెక్కె అశోక్ నాయక్ మోటారు బైకుపై వస్తుం డగా అనుమానం వచ్చి ఆపి తనిఖీలు చేయగా ఆ స్కూటర్ కు ఎటువంటి రికార్డులు లేకపోవడంతో విచారిం చగా వివరాలు చెప్పినట్లు మీడియా సమావేశంలో బుధ వారం నాడు సి.ఐ.చంద్రశేఖర్ చెప్పారు. పెద్దమండ్యం మండలం ముసలి కుంటకు చెందిన బుక్కె అశోక్ నాయక్ రాయచోటి పట్టణంలో మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, తిరుపతి ప్రాంతాల్లో 14 మోటారు బైకులు దొంగలించి నట్లు విచా రణలో తేలిందన్నారు. అతని వద్ద నుంచి 14 మోటారు బైకులు రికవరీ చేసినట్లు సి.ఐ. చంద్రశేఖర్ తెలిపారు. వీటి విలువ సుమారుగా రూ. 6లక్షలు ఉంటుందన్నారు. రాయచోటి పట్టణానికి చెందిన 4 బైకు లు, మదనపల్లెకు చెందిన 4 బైకులు, తంబళ్లపల్లెకు చెందిన 1బైకు, పీలే రుకు చెందిన 1 బైకు, ముదివీడుకు చెందిన 1 బైకు, తిరు పతి చెందిన 2 బైకులు, కడపకు చెందిన 1 బైకు ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో 2018-2020 ప్రాంతంలో ఇతనిపై గాలివీడు, మదన పల్లె, పుంగనూరు, ముదివీడు పోలీసు స్టేషన్లలో 21 కేసు లు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. ఈ రికవరీ చేసిన వాహనాలకు కోర్టు ద్వారా అందజేయడం జరుగు తుందని తెలిపారు. బైకుల యాజ మానులు కోర్టు ద్వారా తమ బైకులను తీసుకోని వెళ్లాలని ఆయన సూచించారు. ఇకపోతే రాయచోటి పట్టణంలో యువత తమ బైకులకు ప్రైవేటుగా సైలెసర్‌లు ఏర్పాటు చేసుకుని ప్రజలకు చాలా ఇబ్బందులు పెడుతున్నారని అటువంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అంతే కాకుండా రాత్రి వేళల్లో చిత్తూరు రింగు రోడ్డు సమీపంలో చాలా మంది బైకుల రేసింగ్‌లు చేస్తున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు 6లో

## ఎర్ర చందనం అక్రమ రవాణాపై

# పోలీసుల ఉక్కు పాదం

## రూ. 1.91 కోట్ల విలువైన 158 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

## నలుగురు స్మగ్లర్లు అరెస్టు - జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ వెల్లడి



కడప క్రైం, మేజర్‌న్యూస్: జిల్లాలో జరుగుతున్న ఎర్రచం దనం అక్రమ రవాణా పై ఉక్కు పా దం మోపడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ వెల్లడిం చారు బుధవారం ఆయన కార్యాల యం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు జిల్లాలోని ఎర్ర గుంట్ల పరిధిలోని పోట్లదుర్తి గ్రా మంలో ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఇందులో రూ 1.91 కోట్లు విలువ చేసే 4 టన్నుల దుండగులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పా రు. అందిన సమాచారం మేరకు ఎర్రగుంట్ల అర్బన్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పెట్టుకున్నారన్నారు ఈ సందర్భంగా ఆయన ముద్దాయిలు పేర్లు వివరాలను వెల్లడించారు ఇందులో కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన ఖాసిం ఖాన్ కుమారుడు దూదేకుల బాషా (42) పింజరి మస్తాన్ వల్లీ కుమారుడు పింజరి మహమ్మద్ రఫీ (20) ఉన్నట్లు తెలి పారు. ఇతను హెూసూరు గ్రామం, పత్తికొండ మండలం, కర్నూల్ జిల్లాకు చెందిన వాడన్నారు వీరు ప్రస్తుతం రసూల్ రెడ్డి ఇటుకుల ప్యాక్టరీ దగ్గర, పోట్లదుర్తి గ్రామం, యర్రగుంట్ల మండలం, కడప జిల్లాలో ఉన్నట్లు తెలిపారు అంతే కాకుండా అరవోళ్ళ రఫీ, (17). తండ్రి భాషా, హెూసూరు గ్రామం, పత్తికొండ మండలం, కర్నూల్ జిల్లా చెందిన వాడని చెల్లుబోయిన శివ సాయి, 24 తండ్రి శ్రీనివాసులు, ఎన్టీఆర్ కాలనీ, పోట్లదుర్తి 6లో

# న్యాయం కోసం వెళ్తే న్యాయ విద్యార్థిపై దాడి

**పోలీసులే దాడి చేస్తే బాధితులు ఎవర్ని ఆశ్రయించాలి**

**కలకడ పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి**

**ఫిర్యాదు దారులను వేధించడం సబబా**

**దాడి చేసిన ఘటన పై అధికారులు విచారణ జరిపించాలి**

**బాధితులకు సిపిఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు**

**జిల్లా కార్యదర్శి సాంబశివ**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన న్యాయ విద్యార్థిపై న్యాయవాది రఫి సమక్షంలోనే కలకడ సీఐ శ్రీనివా సులు, ఎస్ఐ లు చేయి చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనపై బాదితు లతో కలసి సిపిఐ జిల్లా కార్యదర్శి సాంబశివ బుధవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కలకడ మండలం, యెనుగొండ పాళ్యం గ్రామం, గుండావాండ్లపల్లె సర్వే నెంబర్ 772/ఎ లెటర్లో ఉన్న సంసిష్టం (జాయింట్ భూమి) లోని 12.30 ఎకరాల భూమిలో టి. నాగప్ప నాయుడు పేరు మీద 1991లో అదే మండలం, కదిరాయ చెరువుకు చెందిన దిండుకుర్తి సూర్యనారాయణ శెట్టి దగ్గర నాలుగు ఎకరాల సెటిల్ మెంటు వ్యవసాయ భూమిని కొని రిజిస్టర్ చేసుకొన్నారనీ, 12.30 ఎకరాల్లో రోడ్డుకు పోనూ నాలుగు ఎకరాల భూమిని మొదటి రిజిస్టర్ చేసుకుని పాసు బుక్కులు ఆన్‌లైన్‌లో అన్ని హక్కులు కలిగి వ్యవసాయం చేస్తున్నారని,అయితే ఆ భూమికి ఆనుకుని దక్షిణం వైపు ఉన్న రైతు జయన్న రెండు ఎకరాలు సంసిష్టం (జాయింట్ భూమి) లో సూర్య నారాయణశెట్టి దగ్గర కొన్నాడని ,బాదిత రైతుకు ఉత్తరం వైపు ఉన్న మరో రైతు రెడ్డెప్ప సంసిష్టంలో ఉన్న మరో 5.5 ఎకరాల భూమిని సూర్య నారాయణ శెట్టి దగ్గర కొన్నాడని,మూడవ వ్యక్తీ వద్ద నాగప్ప నాయుని భూమి పక్కనే ఉన్న మరో మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసిన బత్తల చిన్నప్ప నాలుగు ఎకరాల భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి, నాగప్ప నాయుని వ్యవసాయ భూమిని ఒక ఎకర కబ్జా చేశాడన్నారు. భూ కబ్జా పై కలకడ పోలీస్ స్టేషన్లలో పలు మార్లు ఫిర్యాదు చేసినా, మూడు సార్లు సర్వే చేయించినా కబ్జా భూమి నుంచి తమకు న్యాయం చేయాలని కోరితే బాదితులకు న్యాయం జరగలేదని ఆరోపించారు. చుట్టూ కంచె వేసుకోవడానికి రాతి రాళ్ళు తోలితే నాటు కో కుండా చిన్నప్ప, తన వర్గీయలతో గొడవ కొచ్చి అడ్డుకొంటున్నారని 6లో

# సమస్యల వలయంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

## రిమ్స్‌లో సిబ్బంది నిర్లక్ష్యం



కడప ఎర్రముక్కపల్లె, మేజర్ న్యూస్ : వైద్యరంగంలో కడప జిల్లాకే తల మాణికమైన సర్వజన ఆసుపత్రి (రిమ్స్ జనరల్ హాస్పిటల్) నందు లెక్కలేనన్ని సమస్యలు ఉన్నాయని, మాజీ ముఖ్యమంత్రి ఐదేళ్ల పాలనలో సొంత జిల్లాలో వైద్య రంగాన్ని అభివృద్ధి చేయలేదని చిన్నచిన్న జబ్బులు వచ్చిన పక్క ఊర్లకు (తిరుపతి కర్నూల్) పరుగు లెత్తాల్సిన పరిస్థితి దాపురించిందని, 4లో

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం



వేంపల్లె మేజర్ న్యూస్: వేంపల్లె అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి డి.గుర్రప్ప, కదిరి రెంజ్ అధికారిగా ప్రమోషన్‌పై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్తున్న అధికారికి బుధవారం వేంపల్లె అటవీశాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఫారెస్టు రెంజ్ అధికారి పి. బాల సుబ్రమణ్యం హజరై ఆయనకు విడ్కోలు పలికారు. విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు, సిబ్బందితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జిలాని బాషా, ఫారెస్టు బీట్ అధికారి మధు, శివమోహన్ రెడ్డి, నామే రసూల్, సంజీవరెడ్డి, సుబ్బరాయుడు, బేబి, రెడ్డికుమారి, మనో హర్ బాబు, శ్రీనివాసులు, శ్రీనివాసులు, సిబ్బంది, కడప ఫ్లయింగ్ స్క్వాడ్ టి. నాగరాజు, శ్రీనివాసులు, రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.

## సేవా రంగానికే అధిక ప్రాధాన్యం

జి నాగార్జున, భార్గవ్



కడప సిటి మేజర్ న్యూస్: వ్యాపారరంగం కంటే సేవా రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నాగా ర్జున హెూటల్ యజమానులు జి నాగార్జున,జి భార్గవ్ అన్నారు బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పటేల్ రోడ్డు ఎదురుగా వారు నాగార్జున హెూటల్‌ను వారు లాంఛనంగా ప్రారంభిం చారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ కడప నగరం ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ రోడ్డు సౌత్ ఇండియా మాల్ ఎదురుగా పూర్తి శాకా హార, టిఫిన్, భోజనం, ఉంటుందని చెప్పారు కడప నగరం తోపాటు జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజానీకానికి సుచి శుభ్రత నాణ్యమైన శాఖా హార అల్పాహార వంటకాలతో పాటు మంచి భోజనం అందించడానికి బస్టాండ్ దగ్గరలో నాగార్జున హెూటల్‌ను అందుబాటులోకి తెచ్చామని తెలి పారు. కార్యక్రమంలో వెంకట సుబ్బయ్య, నగర ప్రముఖులు మిత్రులు అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయాలు తనిఖీ చేసిన ఎంపీడీవో



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు 1 పాత ములకల చెరువు సచివాలయాలను ఎంపీడీవో పోలప్ప రికార్డులు తనిఖీ చేసి పలు విషయాల గురించి సిబ్బందికి సూచించారు. ఈనెల 1వ తేదీన 100శాతం పెన్షన్స్ పంపిణీ చేసి నందుకు సిబ్బందిని అభినందించారు. అనంతరం చైల్డ్ వాక్సినేషన్ కార్య క్రమాన్ని పరిశీలించి సిబ్బందికి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం గూడుపల్లె అంగన్వాడి సెంటర్‌ను సందర్శించి స్టూడెంట్స్ ఎన్రోల్మెంట్, పిల్లల వాక్సినేషన్ గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రశాంత్, ఫిరోజ్, రవి, వెంకటేష్, రమణ, రేష్మ, ఉషారాణి, దీప పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ సమీపం లో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీ సమీపంలో చీపుర్ల మధ్య దాదాపుగా 4000 కిలోల గల 158 ఎర్రచందనం దుంగలను బుధవారం తెల్లవారు జామున లోడ్ చేస్తున్నారని సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకొని, కడప ఎస్పీ ఆఫీసుకు తరలించారు. మినీ లారీ డ్రైవర్‌తో పాటు మరి కొంత మంది పరారైనట్టు తెలుస్తోంది.

## మతి స్థిమితం లేని వ్యక్తి కనబడుట లేదు



ప్రొద్దుటూరు క్రైమ్ మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మతి స్థిమితం లేని వ్యక్తి కనబడుట లేదని వన్‌టౌన్ సిఐ శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెన్నానగర్ మారెమ్మ దేవస్థానం సమీపంలో నివాసం ఉండే మస్తాన్ వలీ జూన్‌నుండి కనపడుట లేదని, అతని ముఖంపై కుడిభాగంలో ఆపరేషన్ మార్క్ వుంటుందని వివరించారు. ఆచూకీ తెలి సిన వారు 9121100586, 91211100588 నెంబర్లకు తెలపాలని

## కారుణ్యనియామకాలపై కాఠిన్యమెందుకో?

**-ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి**




కలసపాడు మేజర్ న్యూస్ : కుటుంబ పెద్దదిక్కును కోల్పో యి, కారుణ్య నియామకాల కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులపై కనికరం చూపాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కలసపాడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎస్టీయు మండలశాఖ కార్యవర్గ సమావేశం సి.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు, కరోనా, అనారోగ్యం కారణాలతో చనిపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధారిత కుటుంబ సభ్యుల కు వారి విద్యా ర్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్ క్యాడర్,ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు ఇవ్వ డం జరుగుతుందన్నారు. కానీ మన కడప జిల్లాలో కారుణ్య నియామకానికి దరఖాస్తు చేసుకున్న సుమారు 75 మందిలో చాలామందికి అర్హతలున్నప్పటికీ, జీవో నెంబరు 1473ను అమలు చేయకుండా, మెమో నెంబరు 35252ను సాకుగా చూపి, స్థానికసంస్థలలో జూనియర్ అసిస్టెంటు పోస్టులు ఖాళీలు లేవనే కారణం చూపి, బలవంతంగా అందరికీ అటెండరు పోస్టులు ఇచ్చి, ఉత్తర్వులను పోస్టు ద్వారా అభ్యర్థుల ఇళ్లకు పంపించారన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి ఎస్.వి.సత్యనారాయణ, జిల్లా కమిటీ కన్వీనర్ కె.వి.సత్య నారాయణ, శివారెడ్డి, మండలశాఖ ప్రధాన,ఆర్థికకార్యదర్శులు బి.ఎన్.వి. ప్రసాద్, కె.బాలచెన్నయ్య, జిల్లాకౌన్సిలర్లు కె.శ్రీనివాహసులు, బాలరాజు నాయక్, మండల కార్యవర్గ సభ్యులు జోగారావు, రామక్రిష్ణారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసులు, గురుప్రసాద్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు ఆర్టీసీ డిపోలలో పని చేస్తున్న స్వీపర్లకు ఇస్తున్న వేతనాలలో కోత కోస్తున్న కాంట్రా క్టర్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్ డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వీపర్లకు రూ. 11,200 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.9,100 ఇచ్చి దోచు కోవ డమే కాకుండా, తిరిగి రూ.3వేలు వెనక్కి తీసుకుంటున్నారని విమర్శించారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా కట్టడం లేదని పేర్కొ న్నారు. చాలా వరకు సమస్యలను కార్మికులు చెప్పుకోలేక జీతం తీసు కుని సైలెంట్ భయాఆందోళనగా ఉన్నారని తెలిపారు. వారికి కష్టార్జితంపై ఒక అవగాహన కల్పించి కార్మికులకు రావలసిన మొత్తం జీతా లను కాంట్రాక్టర్ చేరినప్పటికి పూర్తిస్థాయిలో కార్మికులకు అందడం లేదని ఇక నుంచి అయినా స్లిప్పర్స్ కార్మికులకు పూర్తి జీతం అందించాలని తెలియ జేశారు. ఈ సంద ర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ వీటి పైన విచారించి స్లిప్పర్స్ కార్మికులతో మాట్లాడి వివరాలు తీసుకొని వారికి న్యాయం చేసి కార్మి కులకు అండగా ఉంటామని వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఆదాము, దివాకర్ పాల్గొన్నారు

## వైవీయూ సర్టిఫికెట్ కోర్సుల పరీక్షలు ప్రారంభం

కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగి వేమన యూనివర్సిటీ , లలిత కళల విభాగం నిర్వహిస్తున్న నృత్యం, కీ బోర్డు, కర్ణాటక సంగీతం లో సర్టిఫికెట్ కోర్సులకు వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలను అందరికీ అందుబాటులో ఉండేటట్లు శ్రీహరి డిగ్రీ కాలేజ్‌లో నిర్వహిస్తున్నారు. సుమారు 100 మంది పరీక్షకి హాజరు అయ్యారు అని ఆ విభాగం అధిపతి డాక్టర్. కే.మృత్యుంజయ రావు తెలిపారు. ఈ సందర్భం గా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి పరీక్ష కేంద్రాన్ని , నిర్వహణ తీరు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ ఏదో ఒక కళను అభ్యసించాలి అని, తద్వారా అది మనిషిని సంస్కరిస్తుంది అని అన్నా రు. శ్రీ హరి డిగ్రీ అండ్ పీజీ కాలేజీ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, విశ్వ విద్యా లయం ప్రజాసంభందాల శాఖసంచాలకులు డా.ఎస్ వీ సుబ్బారెడ్డి, అధ్యా పకులు డా.రెడ్డి శేఖర్‌రెడ్డి, వలనిగాండ్ల సుధాకర్ పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి, వాలంటీరకు వార్నింగ్



పుల్లంపేట, మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒకటవ తేదీన 7,000 రూపాయలు చొప్పున పింఛన్ అంద జేసిన విషయం తెలిసినదే. అయితే పెన్షన్ పంపిణీ సందర్భంగా కృష్ణంపల్లి వాలంటీర్ సురేష్ అనే వ్యక్తి వృద్ధుల దగ్గర 200 రూపా యలు చొప్పున రాబట్టాడని, ఈ విషయము రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి కి తెలియడంతో ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి చొరవ తీసుకుని కృష్ణంపల్లి గ్రామానికి వెళ్లి వారి డబ్బులు వారికి తిరిగి ఇప్పించడమే గాక, అటు సచివాలయ సిబ్బందికి, ఇటు వాలంటరీకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇకమీదట పుల్లంపేటలో ఎక్కడ కూడా అవకతవ కలు జరిగినచో, లంచానికి పాల్పడినచో, ఎటువంటి అధికారులునైనా క్షమించ బోమని, వాలంటీర్లు ఎక్కడ ఏ కార్యక్రమంలో కనిపించినా క్షమించ బోమని తెలియజేశారు. అధికారులందరూ ప్రజలందరికీ న్యాయం చేకూరేలా పని చేయాలని హితావు పలికారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ నాయుడు, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, ఈశ్వర నాయుడు, రామకృష్ణ, మల్లికార్జున, చెంగయ్య, సుబ్బయ్య, మణి తెలుగు దేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## 25న రాయచోటిలో కృత్రిమ కాలు క్యాంప్

వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : కడప, అన్న మయ్య జిల్లాలలోని విభిన్న ప్రతిభావంతు లకు ఈనెల 25 తేదీ గురు వారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ ఆవరణంలో గల విభిన్న ప్రతిభావంతుల కార్యాలయం డి- బ్లాక్, కడప నందు అలాగే అన్నమయ్య జిల్లాలో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం,రాయచోటి నందు కృత్రిమ కాలు (ఆర్టిఫిషల్ లింబ్స్) క్యాంప్ రెండు జిల్లాలలో ఒకేసారి కాలు కొలతలు తీసుకొవడం జరుగు తుందని, వెలుగు సంస్థ సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపు జరిగిన 20 రోజుల తరువాత రూ.51000/- విలువ గల ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడుతుం దన్నారు.కృత్రిమ కాలు కావలసిన వారు ఈ నెల 18వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకోవా లన్నారు. మీరు క్యాంప్ దగ్గరకు వచ్చేముందు ఆధార్ కార్డ్,రేషన్ కార్డు, మెడికల్ సర్టిఫికెట్,రెండు ఫొటోస్ రెండు సెట్ల జిరాక్స్ కాఫీలను తీసుకొని రావాలనన్నారు.మరిన్ని వివరాలకు హుస్సేన్,మొబైల్ నెం (9966445110), 8074623993, రమేష్ 9182778324 సంప్రదించ వలెనన్నారు. ఇతర జిల్లాల విభిన్న ప్రతిభావంతులకు ఈ అవకాశం లేదన్నారు. ఈ అవకాశాన్ని మదనపల్లి డివిజన్ పరిధిలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నైతిక విలువలను అలవరుచుకోవాలి : రామకృష్ణారెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ విద్యా ర్థులు చిన్ననాటి నుంచే నైతిక విలువలు అలవర్చుకోవాలని వివేకానంద ఫౌండే షన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పట్ట ణంలోని నడింపల్లెలో బుధవారం మున్సి పల్ హైస్కూల్‌లో వివేకానందుని బోధనలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఒత్తిళ్ళకు గురికాకుండా పట్టుదలతో చదవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనడానికి కావాల్సిన ఆత్మ స్థైర్యం, విశ్వాసం, ధైర్యం వంటివి కలిగి ఉండాలన్నారు. ప్రణాళిక బద్ధంగా సమయాన్ని సద్విని యోగం చేసుకుని విద్యనభ్యసించాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసు కుని జీవితాన్నీ ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం 150 మంది విద్యార్థులకు వివేకానందుడి విజయానికి మార్గం అనే పుస్తకాలను వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్తాఫ్ అహ్మద్, సంస్థ ప్రతినిధులు పి. శ్రీనివాసరెడ్డి, టి.వెంకట సురేష్, పి.విజయ్, ఉపాధ్యాయులు పద్మావతి, గంగాదేవి, జ్యోతి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# దివ్యాంగులను ప్రోత్సహించాలి

### 120 మంది దివ్యాంగులకు ఉపకరణాల నిర్ధారణ పరీక్షలు



రాజంపేట, మేజర్ న్యూస్ దివ్యాంగులను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని జిల్లా సమ్మిళిత విద్య సెక్టోరల్ అధికారి కే. జనార్దన తెలిపారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని భవిత కేంద్రం వద్ద, రాజంపేట, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, రైల్వే కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాలలోని 120 మందికి పైగా దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కొరకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ధారణ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు అవసరమైన వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, రిలేటర్స్, కాలిపర్స్, సీపీ చైర్, వినికిడి యంత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసిందని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను భవిత కేంద్రాలకు పంపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వెయ్యాలన్నారు ఆయన కోరారు. మండల విద్యాశాఖ అధికారులు రఘునాథ రాజు, సుబ్బరాయుడు, చక్రధర రాజు, మన్నూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పరిమళ తదితరులు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యులు ఎల్లారెడ్డి, జనరల్ ఫిజీషియన్ హరికృష్ణ, ఈఎన్‌టి నరసింహారావు, ఫిజియో థెరపిస్టులు గీత, హరికృష్ణ, ఐఈఆర్‌పిలు పాల్గొన్నారు.

# మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డిపై సమగ్ర విచారణ జరపాలి



రాజంపేట. మేజర్ న్యూస్ బీ మైనింగ్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రాజంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మైనింగ్‌శాఖ మైనింగ్ డైరెక్టర్‌గా ఉన్నటువంటి వెంకట్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో మైనింగ్ విచ్చలవిడిగా దోపిడీ జరిగిందని, ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని నదుల్లో ఇసుకను తమ ఇష్టారాజ్యంగా వైఎస్‌ఆర్సిపి బడా నాయకులు దోచుపెట్టడమే కాకుండా తను కూడా విచ్చలవిడిగా అక్రమార్జన సంపాదించాడన్నారు. ముఖ్యంగా అతన్ని మైనింగ్ డైరెక్టర్‌గా వేసుకున్న ఉద్దేశం ఏమిటంటే మంగంపేటలో ముగ్గురాయిని దోచుకోవడానికి డైరెక్టర్ గా చేశారనీ, అతని హయాంలో మంగంపేటలో ఏ గ్రేడ్ రాయిని బి గ్రేడ్‌గా సీక్రెట్‌గా చూపించి తన బినామీలకు వేలాది టన్నుల రాయి ఇచ్చి కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టి వీరందరూ దోచుకున్నారని, ఆ వచ్చిన డబ్బుని ఈమధ్య రాజంపేట, రైల్వే కోడూరు ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు పెట్టారని వీటన్నిటికీ వెనకన వెంకటరెడ్డి తో పాటు ఇంకా పెద్ద తలకాయలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటివాళ్ళు ఎంతో మంది ఉన్నారని, ఈ పెద్ద స్కాం వేలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం నష్టపోవడమే కాకుండా వైసిపి నాయకులు చేతుల్లోకి వెంకటరెడ్డి చేతికి అందిందని కావున సమగ్ర విచారణ జరగాలంటే ఒక ప్రత్యేక అధికారిని నియమించి రాష్ట్ర పరిధిలో సిఐడి ద్వారా గాని లేదా సిబిఐ ద్వారా ఎంక్వైరీ చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. అలాగే దీని వెనక ఎంతటి వారున్నా వారందరినీ కూడా శిక్షించి ప్రభుత్వ ధోనాన్ని తిరిగి వారి దగ్గర నుంచి రాబట్టాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధులు పట్టపోగల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు జీకే నాగరాజు మరియు రమణ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు వేణుగోపాలచారి, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలోని ఇనగలూరు గ్రామం లో నూతనంగా వెలసిన శ్రీ వరసిద్ధి వినాయకునికి ఆలయంలో గుడి అర్చకులు తిరితోపు లక్ష్మీనరసయ్య బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామి వారికి ఉదయాస్తమాన పంచామృత అభిషే కం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు అనంతరం గణనాథుడు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. గ్రామంలోని ప్రజలు పని ప్రారంభించిన తొలి పూజ వినాయకునికి చేయడం ఆనవాయితీగా వస్తుంది ఇలా మొదటి పూజ వినాయకుడికి చేసి పని ప్రారంభిస్తే ఎలాంటి ఆటంకాలు లేకుండా తలపెట్టిన పని విజయవంతంగా పూర్తవుతుందని ప్రజల నమ్మకం ఉంటుందని భావిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# సదరం అవకాశం వినియోగించుకోండి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మీకు వికలాంగుల పెన్షన్ కావాలి అంటే నేడు అనగా గురువారం సదరం వెబ్ సైట్ ఓపెన్ అవుతుంది. సదరం అంటే ఎవరైనా వికలాంగులు కానీ పక్షవాతం వచ్చిన వాళ్లు కానీ మేము వికలాంగులము అనే సర్టిఫికెట్ పొంది ఉండాలి కావున ఎవరైనా వికలాంగులుగా ఉండి ఈ సదరం సర్టిఫికెట్ కావాలి అంటే నేడు సదరం వెబ్సైట్ ఓపెన్ చేయబడుతుంది కావున ఎవరైనా సరే పక్షవాతం వచ్చినవారు కానీ వికలాంగులు కానీ రేపు ఉదయం 9 గంటలకు స్థానిక సచివాలయంలో కాని మీసేవ సెంటర్లలో గానీ ఈ సదరం కోసం అప్లై చేసుకుంటే మీకు ఒక డేట్ ఇస్తారు. ఫలానా రోజు ఫలానా హాస్పిటల్‌కి మీరు వెళ్లాలి అని అక్కడికి మీ ఆధార్ కార్డు మీ సేవలో గాని సచివాలయంలో గాని అప్లై చేసుకున్న పేపరు తీసుకొని వెళితే అక్కడ డాక్టర్లు మిమ్మల్ని పరీక్షించి మీకు వైకల్యం అంగవైకల్యం ఉంటే వీరు వికలాంగులు అని సర్టిఫికెట్ ఇస్తారు. ఆ సర్టిఫికెట్ ఉంటేనే పెన్షన్ కు అప్లై చేసుకోవడం జరుగుతుంది. కావున ఎవరైనా సరే సదరంకు వికలాంగుల సర్టిఫికెట్ కోసం దయచేసి నేడు 9 గంటలకు అన్ని గ్రామ సచివాలయాలలో మరియు మీ సేవలో ఓపెన్ చేయబడుతుంది.

# కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : సిడిపిఓ



వేంపల్లె మేజర్ న్యూస్: కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వేంపల్లె సిడిపిఓ వి.సునీత సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో చక్రాయపేట, వేముల, వేంపల్లె మండలాల్లోని అంగన్వాడీ, మహిళాపోలీసు, సూపర్‌వైజర్లకు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అభినియం అనే మూడు కొత్త చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపిడిఓ దివిజసంపతి, తహసీల్దార్ వెంకటేష్ నాయక్, వేంపల్లె సీఐ చాంద్ బాషా హజరై మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజలకు కొత్త చట్టాలను వివరిం చేందుకు అవగాహన కలిగి ఉండాలని, దీంతో గ్రామాల్లో నేరాలు తగ్గె అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు భాగస్వామ్యమై, నిర్మూల నకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాలస్వామి, సూపర్ వైజర్ స్వర్ణలత, నాగరత్న, సుభద్ర, నాగసుభాషిణి, హసిన పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలి : సిపిఎం




కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: ఈనెల 1, 2, తేదీలలో కడప స్థానిక ఉపాధ్యాయ భవనం మీటింగ్ హాల్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ క్లాసుల చివరి సమావేశాలలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లా డుతూ కడప జిల్లాలోని వివిధ ప్రజా రంగాల్లో, వివిధ సామాజిక తరగతుల ప్రజల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బలోపేతానికి సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి సభ్యుడు సిపిఎం శ్రేణులకు కార్మిక వర్గ చైతన్యంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో మొదటి సోషలిస్టు రష్యా విప్లవం విజయవంతం చేసి, 16 దేశాలను ఒకే దేశంగా యుఎస్ఎస్ఆర్‌గా ఒక తాటి పైన నడిపిన మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభలను, సెమినార్లను నిర్వహించాలని చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



సుండుపల్లి మేజర్ న్యూస్ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలికిరి నందు తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన బీజే వైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి చెర్ల శంకర్. జిల్లా కార్యవర్గ సభ్యులు భోజనపు శివ. చిన్నగొల్లపల్లె నుండి ప్రారంభమై సుండుపల్లె వరకు 163 పల్లెలకు రోళ్లమడుగు త్రాగునీటి పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసినప్పటికి పనులు పూర్తి అవ్వక పోగా త్రాగునీటి సమస్యతో మండల వాసులు బాధపడు తున్నారని తెలియ జేయగా త్వరలోనే కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేస్తానని తెలియ జేశారు. కిరణ్ కుమార్ రెడ్డి కుమారుడు అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా ప్రజల ఆకాంక్ష మేరకు పూర్తి చేసి పూర్తి సమయం రాజంపేట పార్లమెంట్ వాసుల కోసం కేటాయించి చిత్తశుద్ధితో పని చేస్తామని తెలియ జేయడం జరిగింది.

# వైద్యరంగంలో ఆయుష్ డాక్టర్లను భాగస్వాములను చేయాలి

### ఎస్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ వైద్య రంగంలో ఆయుష్ డాక్టర్లను కూడా భాగస్వాములను చేయాలని ఎస్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైద్య రంగంలో అపార అనుభవం కలిగిన ఆయుష్ డాక్టర్లు ప్రభుత్వపరంగా తగు ప్రోత్సాహం లభించక పోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. 2008 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుంచి ఏ విధమైన నోటిఫికేషన్ విడుదల కాలేదని తెలిపారు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వారందరూ నిరుద్యోగ సమస్యతో కొట్టు మిట్టాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలోపతిలోకి ఎంబిబిఎస్ లాగా ఆయుష్ డాక్టర్‌ని తయారు చేయడానికి ప్రభుత్వం లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుందన్నారు. వైద్య విద్యలో గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందిన వారికి ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తే వారందరూ ఎంతో ఉత్సాహంగా విధులు నిర్వహించే అవకాశం ఉందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వారి మనుగడ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు వంటిదని ప్రభుత్వాల గ్రహించాలన్నారు. ఇప్పటికీ వారందరూ ఉద్యోగ ఉపాధి కోసం ప్రభుత్వం వైపు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా నూత నంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ఆయుష్ డాక్టర్లను భాగస్వాములుగా చేర్చుకోవాలని చేశారు.

# నీతి, నిజాయితీ, నిబద్ధత ఆమె ఆయుధాలు



అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ప్రభుత్వ వైద్యశాలలో అటెండర్ గా పనిచేస్తూ వైద్యం కోసం వచ్చిన ప్రజలకి ఆ హాస్పిటల్లో నిత్యం అందుబాటులో ఉంటూ అందరూ కూడా అమ్మలాగా అమ్మా అని పిలిపించుకుంటూ అంతటి గొప్ప వ్యక్తిత్వం గల నాగమ్మ నేడు పదవి విరమణ చేయడం జరిగింది ఆమె పదవి విరమణ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బంది చాలా బాధాతప్త హృదయముతో ప్రతి ఒక్కరూ ఆమెకి ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ అన్సారి మాట్లాడుతూ విధుల పట్ల ఎప్పుడు కూడా ఆమె నిబద్ధతతో వ్యవహరించేదని చాలా ఉన్నతమైన వ్యక్తిత్వం కలదని తెలియజేశారు డాక్టర్ సల్మాన్ మాట్లాడుతూ ఆమె ఎప్పుడూ విధులకు ్యంగా వచ్చిన సందర్భం లేదని, చూడలేదని ముందుగానే వచ్చి అక్కడ ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకుని అందరితో సఖ్యతగా నడుచుకునే విధానము మిగతా వారికి ఆదర్శంగా ఉండాలని ఆమె తెలియజేశారు మండల హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్లో హామీ ప్రవర్తన మిగతా సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని అంతటి గొప్ప వ్యక్తి ఇక్కడ ఉద్యోగం గురించి మాట్లాడటం లేదని చేసే ఉద్యోగం చిన్నది అయినా కూడా ఆమె ప్రవర్తనను కొనియాడారు ఆప్తమాలిక్ ఆఫీసర్ సురేంద్ర డాక్టర్ సిద్ధరామయ్య చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక వేతనానికి ఎంపికయ్యాడని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విజయ్ కుమార్ ఆన్లైన్ విధానంలో బ్యాంకింగ్ వ్యవస్థకు చెందిన ఇంటర్న్ షిప్ అవకాశాన్ని కళాశాల మౌలిక వసతులు, అధ్యాపకుల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దిగ్విజయంగా పూర్తి చేశాడన్నారు. ఈ విద్యార్థి ప్రతిభను గుర్తించిన జపాన్ దేశానికి చెందిన దిగ్గజ వ్యవస్థ అయిన సాఫ్ట్ బ్యాంకు సంస్థలో సంవత్సరానికి 32 లక్షల వేతనానికి ఎంపికయ్యాడని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ కే.పీ.వి సుబ్బయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# రేషన్ డీలర్లు సరుకులు సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి

### కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ప్రజలకు రేషన్ షాప్ డీలర్లు సరుకులను సక్రమంగా పంపిణీ చేసేలా అధికారులు, శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి లచర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష కోరారు. బుధవారం స్థానిక 13వ వార్డులోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని వార్డులలో రేషన్ షాప్ డీలర్లు తమ షాపుల వద్దకే ప్రజలు రేషన్ కోసం రావాలని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, చాలామంది పేదవారు, వృద్ధులు రేషన్ షాపు వద్దకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారని వివరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అవినీతి రహిత పట్టణంగా చేస్తానని చెప్తూ ఉంటే ఇలాంటి కొంతమంది వ్యక్తులు ఆయనకు చెడ్డపేరు తెచ్చేలా పనిచేస్తున్నారన్నారు. వీటన్నింటినీ త్వరలోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ పంపిణీతో సంబంధం లేని ఒక వ్యక్తి డీలర్లకు ఫోన్ చేసి బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. డీలర్లతో ఏవైనా పని ఉంటే ఆఫీస్ కు పిలిపించుకోవాలని అధికారులు వారి ఇంటి వద్దకు వెళ్లడం విడ్డూరంగా వుందన్నారు. ఈ సమస్యలన్నింటినీ ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఈ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

# మండల అభివృద్ధికి కృషి చేస్తా: రితీశ్ రెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్ : బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నివాసంలో జ్యోతి పుణ్యక్షేత్ర కమిటీ సభ్యులు నాగరాజ్ శర్మ, ఉమాకాంత్ రెడ్డి, హెూండా రవీంద్రారెడ్డిలు ఆలయ అభివృద్ధి కోసం సమన్వయకర్త రితీష్ రెడ్డితో చర్చించారు. జ్యోతి పుణ్యక్షేత్ర పనులను మొదలుపెట్టడానికి కాశినాయన మండలానికి తన వంతు కృషి చేస్తానని ఆలయ కమిటీకి రితీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రమణారెడ్డి, నర్సిరెడ్డి, కొండ నరసింహారెడ్డి తదితరులు పాల్లొన్నారు.

# రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఏఎస్ఐ నాగార్జున రెడ్డి



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలో తప్పెట్ల గ్రామం వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఏఎస్ఐ నాగార్జున రెడ్డి (58), రైల్వే పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు కడప నగరం మోడమీద పల్లెకు చెందిన నాగార్జున రెడ్డి 1989లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరగా పదోన్నత పొంది ఏఎస్ఐగా డ్యూటీ చేస్తున్నారు, కమలాపురంలో రాత్రి డ్యూటీ చేసి తెల్లవారుజామున వెళ్లి రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్నారన్నారు, సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తము కడప రిమ్స్ కు బాడిని తరలించారు, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సిందని అన్నారు..



# నేటినుంచి ఏపీలో సదరం స్లాట్ బుకింగ్

చిన్నమండెం, మేజర్‌న్యూస్ : వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం నిర్వహించే సదరం స్లాట్ బుకింగ్ శిబిరాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. కనుక మండలంలోని 13 గ్రామపంచాయతీలో గల అంగవైకల్యం కలిగినటువంటి వారు సదరం ఫ్లాట్ ధ్రువీకరణ పత్రాల ద్వారా అప్లై చేసుకోవలసిందిగా అధికారులు కోరుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఒక ప్రకటన విడుదల చేసినట్లు వైద్య అధికారులు తెలిపా జులై నుంచి సెప్టెంబర్ వరకు వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. దీనికోసం మీసేవా, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ముందస్తు స్లాట్లను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం ఉప్పరపల్లి చెక్పోస్ట్ సమీపంలో సోమవారం రాత్రి 8:00 గంటల సమయంలో నందలూరు కు చెందిన ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వస్తున్న నేపథ్యంలో సిద్ధవటం మండలం ఉప్పరపల్లె చెక్పోస్ట్ పరిసర ప్రాంతాల్లోకి వచ్చేసరికి రోడ్డు దాటుతున్న వ్యక్తిని దురదృష్టవశాత్తు ఢీ కొట్టడం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఒంటిమిట్ట మండల పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు హర్షవర్ధన్, మధుసూదన్ రావులు సంఘటనా స్థలాన్ని చేరుకుని క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించడం జరిగింది. సంఘటన జరిగిన ప్రదేశం సిద్ధవటం మండలానికి చేరడంతో సిద్ధవటం మండల పోలీసులు రాఘవ తదితరులు సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగింది. రోడ్డు దాటుతున్న వ్యక్తి ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వాడుగా గుర్తించడం జరి గింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సేవాకార్యక్రమాల్లో తన జీవిత సహచరిణి సహకారం మరువలేనిది

### - హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : వివాహ వేడుకలో వరుడు రక్తదానం చేయడం అంటే సాదాసీదా విషయం కాదు,అటువైపు కాబోయే భార్యను,బంధువులను,ఇటు వైపు బంధువులను ఒప్పించి రక్తదానానికి సరికొత్త నిర్వచనం తెలుపుతూ,రక్తం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ వివాహ వేడుకలో వరుడు రక్తదానం చేసి హెల్పింగ్ మైండ్స్ బృందం 52 మంది రక్తదానం చేయడం అంటే సరికొత్త అనుభూతి ఇచ్చిందంటూ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ తన ధర్మపత్నీ అర్షియాతో కలిసి బ్లడ్ బ్యాంక్స్ కు జ్ఞాపిక అందించి,తదనంతరం అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,పవన్,అర్షద్,సిరాజ్,బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ భార్గవ్ రెడ్డి,సిబ్బంది ఉమ శంకర్,మంజుల పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

మొదటిపేజీ తరువాయి

రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు

బుధవారం రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ ఆధ్వర్యంలో సర్వజన ఆసుపత్రి నందు ఆర్ సి పి బృంద సభ్యులతో కలిసి ఆయన పర్యటించారు, ఈ సందర్భంగా అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయని వివరించారు. ఓపిలోని ఎక్సరే, సిటీ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, డిపార్ట్మెంట్ నందు వర్క్ స్టేషన్ రిపోర్టింగ్ సిస్టం,టెక్నీషియన్స్, డేటా ఆపరేటర్లు, అర్హత కలిగిన వైద్యులను నియమించాలని, వార్డులలోరోగులనుపరామర్శించడానికి వచ్చిన వారికి ఆసుపత్రి మొత్తంలో ఎక్కడ కుర్చీలు లేవని, రోగులను తీసుకపోవటానికి వీల్ చైర్, స్ట్రక్చర్ వంటి సాధనాలే కరువయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యలన్నిటిని సూపర్నెంట్, ఆర్ఎంఓ వారి దృష్టికి తీసుకెళ్లారని, ఇంకను పూర్తి సమస్యలను గుర్తించి ఆరోగ్య శాఖ మంత్రికి, ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు ఈ సందర్భనలో ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాషా, ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తస్లిమ్, లక్ష్మీదేవి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, బాల చెన్నయ్య, గంగన్న, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్, మునిరెడ్డి, రమ్య నాయుడు, షద్రక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం పరిశీలన



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం టక్కోలి గ్రామపంచాయతీలో హరిజనవాడ,బీసీ కాలనీలో రోడ్లు త్రాగునీటి పైపులైన్లు ఇతర పనులపై వీధి వీధి తిరిగి మంచినీటి పైపులు గురించి అలాగే గ్రామంలో రోడ్ల గురించి విద్యుత్ దీపాల గురించి టిడిపి రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి శివయ్య గ్రామ గ్రామాన తిరిగి అభివృద్ధి పనులపై పరిశీలించారు.

# ఐటీకి మంత్రి నారా లోకేష్ మహర్దశను తెస్తారు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఏపీలో ఐటీకి మహర్దశ సంతరించుకోనున్నదని టీడీపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల కితాబునిచ్చారు. బుధవారం మంత్రి చాంబరులో లోకేష్ కొణిదల ఏపీ మానవవనరుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ ఏపీని ఐటీ హబ్ గా అభివృద్ధి చేయడానికి,విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి మంత్రి లోకేష్ కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఎంతో చురుకైనా, సమర్థత కలిగిన యువ నాయకుడు అని కొనియాడారు. తన తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఎదుగుతున్నా రన్నారు. భవిష్యత్తులో మంత్రి నారా లోకేష్ రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# మంత్రి కొల్లు రవీంద్రకు సన్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గనులు భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్రను రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షు లు ముంబై దుర్గా (దుర్గా ప్రసాద్) బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని బహూకరిం చడం జరిగింది. ఈ సందర్భంగా బెస్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ముంబై దుర్గా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తోడ్పాటును అందించాలని కోరారు. బెస్త సామాజిక వర్గానికి చెందిన నేతగా జాతిపై సంపూర్ణ అవగా హన కలిగిన నాయకుడిగా రాణిస్తూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నయుడు మంత్రి మండలిలో గనులు భూగర్భశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బీజెపి కూటమి ప్రభుత్వంలో బెస్తల సమస్యలు పరిష్కారమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పేటదాస్ పాల్గొన్నారు.

# నిజాయితీ, విశ్వసనీయతకు మారుపేరు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

## భాజపా నాయకులు రమణా రెడ్డి కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ మాజీ ముఖ్యమంత్రి,బీజెపి సీనియర్ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,ఆయన తనయుడు నల్లారి నిఖిలేష్ రెడ్డిను మదనపల్లి పట్టణానికి చెందిన భాజపా నాయకుడు రామిరెడ్డిగారిపల్లె రమణా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ కలికిరిలోని నల్లారి నివాసంలో మాజీ సీఎంను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.రాజకీయాల్లో నిజాయితీ, విశ్వసనీయతకు కిరణ్ కుమార్ రెడ్డి మారుపేరుగా నిలిచారని కొనియాడారు.ఆయన సీఎంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కిరణ్ కుమార్ రెడ్డికి ఒక గుర్తింపు లభించిందన్నారు. పాలన పట్ల మంచి అనుభవం ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. రమణారెడ్డితోపాటు నాయకులు పచ్చిపాల వసంత కుమార్, గంధర్వరెడ్డి, కృష్ణప్ప మాజీ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# చాప కింద నీరులా విస్తరిస్తున్న మట్కా జూదం

జమ్మలమడుగు మేజర్ న్యూస్ రూరల్: మట్కా జూద మహమ్మారి జమ్మలమడుగులో చాప కింద నీరుల విస్తరిస్తున్నట్లు ఉన్నత వర్గాల విశ్వసనీయ సమాచారం. మట్కా జూదం నుండి చాలా నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా కుప్ప కూలిపోవడం జరిగింది. జమ్మల మడుగులో ఒక చిన్న కూల్ డ్రింక్ షాప్ నందు మట్కా నిర్వహణ జరుగుతున్నట్లు సమాచారం.మట్కా జూదం నిర్వహణపై పోలీసులు ఒప్పు పాదం మోపాల్సిన అవసరం ఉంది.

# వెనుకబడిన తంబళ్లపల్లెను ఆదుకోండి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం వైశాపాలనలో పూర్తిగా వెనుకబడిందని అన్ని రంగాలుగా తంబళ్లపల్లి మండలాన్ని ఆదుకోవాలని మండల టీడీపి మాజీ అధ్యక్షుడు ఉత్తమ రెడ్డి మంత్రి రాం ప్రసాద్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ్ రెడ్డితో పాటు టిడిపి నాయ కులు మంగళ వారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలిసి తంబళ్లపల్లెలోని రోడ్లు, శాశ్వత తాగు నీటి సమస్య, సాగునీటి ప్రాజెక్టుల సమస్యలు, నిరుద్యోగ సమస్య, ఉపాధి అవకాశాలు, పంచాయతీలలో మౌలిక సదుపాయాలు, ఇంకా పలు సమస్యల పై మంత్రికి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను తంబళ్లపల్లి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి సహకారంతో పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాయకులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విభేదాలు మరిచి ఐకమత్యంతో కలసి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో తంబళ్ల పల్లె సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హర్షద్వారాల మధ్య హామీ ఇచ్చారు.

# గంబూసియా చేపలు విడుదల



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు మండలంలో మున్సిపాలిటీ బ్రహ్మంగారిమఠం పరిధిలోని నీటికుంటలైె అనంతరాజు పురం కోనేరు నందు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కుంట, ఫారెస్ట్ ఆఫీసర్ కుంట, నాగల చెరువు, ఆర్టీసీ బస్టాండ్, బ్రహ్మ సాగర్ ప్రాజెక్టులో దోమ లార్వా నివారణ కోసం డాక్టర్ జె.వినయ్ కుమార్, బద్వేల్ మున్సిపల్ కమిషనర్,సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రాహ్మజీ ఆధ్వర్యంలో గంబూ సియా చేపలను వదిలి పెట్టారు. కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ దోమల నివారణ లార్వా నివారణ కోసం గంబీసియా చేపలు, బాగా అభివృద్ధి చెంది లార్వా నివారణ చేయ బడును పేర్కొనడ మైనది, డాక్టర్ జె.వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ వారి సిబ్బంది సబ్‌యూనిట్ ఆఫీసర్ బ్రహ్మజీ, హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి హెల్త్అసిస్టెంట్ వి.జనార్ధన్‌రావు ఏ.ఎన్.ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన టిడిపి నాయకులు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి మురళీధర్ గౌడ్ బుధవారం కేంద్ర విమానయాన శాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడును కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడుకి మలిశెట్టి మురళీధర్ గౌడ్‌కి పాత సన్ని హిత సంబంధాలు ఉండడంతో మొదటి సారిగా కేంద్ర మంత్రిగా ఎంపికైన సందర్భంగా మలిశెట్టి మురళీధర్ గౌడ్ రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు చెందిన ఆర్యవైశ్య నాయకులు సిహెచ్ హరినాథ్, టీడిపి నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కుమార్ రెడ్డికి వైవీయూ డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : యోగివేమన విశ్వ విద్యాలయం తెలుగుశాఖ పరిశోధకుడు మారల పవన్ కుమార్ రెడ్డికి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. వైవీయూ తెలుగుశాఖ ఆచార్యులు తప్పెట రామ ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో "ఒకదశాబ్దపు రాయలసీమనవలలు - సాంఘిక, సాంస్కృతిక జీవనం' (1981 నుండి 1990 వరకు) " అన్నఅంశంపై ఈయన చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వాహణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి తెలిపారు. కడప జిల్లా సింహాద్రి పురం మండలం బి. కొత్తపల్లికి చెందిన ఈయన 2019 యూజీసి జెఆర్ఎఫ్ ద్వారా పీహెచ్‌డీ ప్రవేశం పొందారు. తెలుగు శాఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పరిశోధకులు పవన్ ను అభినందించారు

# ప్రభుత్వ నిధులతో ప్రైవేట్ స్థలంలో బోరు ఏర్పాటు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు గ్రామ పంచాయతీ నందు ప్రైవేటు స్థలంలో ప్రభుత్వ నిధులతో బోరు వేయడం చట్టవిరుద్ధమని డీవైఎఫ్ఐ మస్తాన్‌వలి తెలిపారు. చిలమకూరు పంచాయతీ నందు జరిగిన తవకులకు కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. ప్రైవేటు స్థలాలలో బోరు వేసినట్లు అయితే సదరు స్థలాన్ని యజమాని పంచాయతీకి రాతపూర్వకంగా ఇవ్వ వలసి ఉంటుందని, అలాకాని పక్షంలో ప్రైవేటు స్థలంలో బోరు ఉన్నట్టుగా గ్రామ తేల్చాల్సి ఉంటుందని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగు తుందని తెలిపారు. విచారణ మరో రెండు రోజులు కొనసాగుతుందని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నవీన్ కుమార్, బిజెపి నాయకుడు బాల అంకిరెడ్డి, టిడిపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజుగుంటలో వైభవంగా సామూహిక శ్రీమంత వేడుకలు



చిట్వేలి మేజర్ న్యూస్ మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధ వారం దేశవ్యాప్తంగా అన్ని అంగ న్వాడీ కేంద్రాలలో సామాజిక వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోంది. అందులో భాగంగా బుధవారం చిట్వేల్ మండలం రాజుకుంట పంచాయతీ రాజు కుంట గ్రామంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిట్వేల్ సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ తల్లి సౌభాగ్యాన్ని, బిడ్డ దీర్ఘాయుష్మును కోరు తూ చేసేదే శ్రీమంత వేడుకని, ఈ వేడుక ప్రతి గర్భిణీ జీవితంలో ముఖ్యమైన ఘట్ట మన్నారు. ప్రతి గర్భిణీ క్రమం తప్పకుండా ఐరన్, పోలిక్ యాసిడ్ తీసుకోవ డంతోపాటు టీటీ ఇంజక్షన్లను వేసుకోవాలని తెలిపారు. రక్త వృద్ధి కోసం పాలు, గుడ్డు, పండ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు ప్రతిరోజు తీసుకోవాలన్నారు. తద్వారా మాతృమరణాలను, శిశు మరణాల రేటును తగ్గించ వచ్చని సూచించారు. అనంతరం చిట్వేల్ మండలం ఇన్చార్జి తాసిల్దార్ బి సుమణి మాట్లాడుతూ ఐసి డిఎస్ ఆధ్వర్యంలో ఇలాంటి సామాజిక వేడుకలు నిర్వహించటం హర్షించదగ్గ విషయం అన్నారు.అనంతరం 15 మంది గర్భవతులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. ప్రతి గర్భిణీ పండంటి బిడ్డను ప్రసవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమలో ఉప సర్పంచ్ నానబాల చెంగమ్మ ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టు గ్రేడ్‌వన్ సూపర్వైజర్లు వసుంధరమ్మ, విశాలాక్షి, సురేఖ రాణి, జీఎంఎస్ కె. శోభ, ఏఎన్ఎం ఫరీదా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, అంగన్వాడి వర్కర్స్ మాధవి, సుబ్బలక్ష్మి, శ్రీదేవి, రాజేశ్వరి అంగన్వాడి హెల్పర్లు, ఆశా వర్కర్లు బాలమ్మ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కువైట్ యాదవ సంఘం ఆర్థిక సాయం



అట్లూరు, మేజర్ న్యూస్ : అట్లూరు మండల పరిధిలోని కామసముద్రం గ్రామానికి చెందిన ఈటె అయ్యవారయ్య ఏడాది క్రితం జీవనోపాధి కోసం కువైట్ వెళ్ళాడు అక్కడ రోజు మాదిరిగానే పనికి వెళ్లి పనిచేస్తుండగా గుండె పోటు రావడంతో మే 23వ తేదీన అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు అయ్యవారయ్యకు తల్లిదండ్రులతో పాటు భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అతను చనిపోవడంతో కుటుంబ పోషణకు పిల్లల చదువులకు ఆర్థిక భారమైంది అయ్యవారయ్య భార్య లక్ష్మమ్మ ఆర్థిక సహాయం కోసం కువైట్ యాదవ సంఘాన్ని ఆశ్రయిం చడంతో. స్పందించిన కువైట్ యాదవ సంఘం అధ్యక్షులు చల్లబాబు యాదవ్, అట్లూరు మండల కువైట్ యాదవ సంఘం అధ్యక్షులు మునయ్య యాదవ్ ఆ కుటుంబ పిల్లల చదువుల కోసం లక్ష రూపాయల విరాళాన్ని పంపించారు బద్వేల్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, అట్లూరు మండల పెద్దలు రమణయ్య యాదవ్,పగిడి పెద్దఎల్లయ్య యాదవులు అయ్యవారయ్య భార్య లక్ష్మమ్మకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బద్వేల్ నియోజక వర్గ పరిధిలో ఉన్న యాదవ కుటుంబాలకు గత పది సంవత్సరాలుగా ఎన్నో విధాలుగా కువైట్ యాదవ సంఘం ఆదుకుంటోందని వారికి ఎల్లప్పుడూ యాదవ సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు

## కొత్త నేర చట్టాల పై సమీక్ష జరగాలి

**కలెక్టరేట్ ఎదుట న్యాయవాదుల నిరసన**
**కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు**
**చర్చ లేకుండానే చట్టాలు చేయడం దారుణం**



రాయచోటి, మేజర్‌న్యూస్: పార్లమెంటులో ఎలాంటి చర్చ జరపకుండానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త నేర చట్టాల పై తిరిగి సమీక్ష జరపాలని అంతవరకు చట్టాల అమలు చేయడం ఆపివేయాలని రాయచోటి న్యాయవాదులు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదురుగా బుధవారం నిరసన తెలియజేశారు . అంతకు ముందు రాయచోటి కోర్టులో విధులను వారు బహిష్కరించారు. రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్, సహాయ కార్యదర్శి నాగ ముని నేతృత్వంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు తమకు అన్యాయం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి బాధ్యులను అదుపులోనికి తీసుకొని కేసును విచారణ జరపాలని ఉండగా, కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకుండానే జరిగిన సంఘటనపై పోలీసులు ప్రాథమిక విచారణ చేసిన తర్వాత ఎఫ్ఐఆర్ చేయవచ్చునని నిబంధన పెట్టడం బాధితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనితో పోలీసులకు అపరిమిత అధికారాలు వచ్చి ఇష్టం వచ్చినట్లు చేసే అవకాశం ఉందని వారు అన్నారు. రిమాండ్ కు తరలించిన తర్వాత 15 రోజుల్లోగా ముద్దాయిలను పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఇప్పటివరకు ఉండగా నూతన చట్టాలతో 90 రోజుల వరకు పోలీసులు కస్టడీలోనికి తీసుకొనే అధికారం పోలీసులకి ఇవ్వడం దారుణమన్నారు. ఈ నిబంధనతో చాలాకాలం వరకు ముద్దాయిలు జైల్లో మగ్గాల్సి వస్తుందని వారన్నారు. బ్రిటిష్ వారు తెచ్చిన రాజా ద్రోహం చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దు చేయగా కొత్త నేర చట్టాలలో దానిని మరింత కఠిన తరం చేసి దేశద్రోహం చట్టంగా మార్చడం రాజ్యాంగంలోని బావ ప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్ 19 కు, జీవించే హక్కు ఆర్టికల్ 21 కి ఇది పూర్తిగా విరుద్ధమన్నారు. ముద్దాయిలను కోర్టుకు తీసుకెళ్లే సమయంలో సంకెళ్లు వేయకూడదని సుప్రీంకోర్టు ఎన్నో తీర్పుల్లో చెప్పినప్పటికీ సంకెళ్లు వేయవచ్చునని ఏకంగా చట్టాన్ని చేయడం దారుణం అన్నారు. పార్లమెంటులో ఏ బిల్లు పెట్టినప్పటికీ అది ఇంగ్లీషులో మాత్రమే ఉండాలని ఆర్టికల్ 348లో ఉండగా ఐపిసి, సిఆర్పిసి ఎవిడెన్స్ లకు అర్థం కాని భాషల తో వాటి పేర్లను మార్చివేసి గందరగోళం చేశారని వారు విమర్శించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను గాని భారత రాజ్యాంగాన్ని గాని ఏమాత్రం పట్టించుకోకుండా ఎవరితోనూ చర్చించకుండా తీసుకొచ్చిన కొత్త నేర చట్టాల సమీక్ష జరిగినంతవరకు ప్రజలందరూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు ధనుంజయ్ కుమార్, చిన్నయ్య, ఆనంద్ కుమార్ ,హుమాయూన్ భాష, రవిశంకర్, ఖాదర్ బాషా, నిరంజన్, ఖిజరలి, ఉత్తేజ్ కుమార్, చంద్రశేఖర్, నాగాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వ్యక్తి మృతి



తొండూరు క్రైమ్ మేజర్ న్యూస్ : పులివెందుల ముద్దనూరు ప్రధాన రహదారిపై బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే ముద్దనూరు రోడ్డు నందు సైదాపురం మడూరు మార్గమధ్యంలో పులివెందుల వైపు నుండి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ముద్దనూరు నుండి బూడిద ట్యాంకర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడు కొండాపురం మండలం లావనూరు గ్రామానికి చెందిన వేణుగోపాల్ నాయుడుగా గుర్తించడం జరిగిందని పోలీసులు ప్రజలు తెలియజేశారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని అన్నారు.

## సచివాలయంను ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండలం నర్వకాటపల్లె పంచాయతీలోని సచివాలయాన్ని బుధవారం ఉదయం ఎంపీడీవో సి ఎస్ రామచంద్ర ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కొంతమంది సిబ్బంది సమయానికి విధులకు హాజరు కాకపోవడంతో గట్టిగా మందలించి సోకజ్ నోటీస్ ఇవ్వడం జరిగింది. సిబ్బంది సమయానికి విధులకు హాజరుకావాలని పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలని లేనిపక్షంలో శాఖపరంగా తగుచర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా గ్రామంలో డయేరియా వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు సిబ్బంది ప్రజలతో మమేకమై పరిరక్షించాలని డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని దోమల నివారణకు మురికి కాలువలు వద్ద బ్లీచింగ్ పౌడర్ తదితరాలు పిచికారీ చేయించాలన్నాడు. స్థానిక ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమం పై పర్యవేక్షణ చేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన సమయం ప్రకారం విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పదార్థాలతో కూడిన భోజనాన్ని అందించాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది. పాఠశాలకు ఉపాధ్యాయులు సమయం ప్రకారం రావాలని విద్యార్థులకు మంచి విద్యను బోధించాలని లేని పక్షంలో చేదు అనుభవాలను చవి చూడాల్సి వస్తుందన్నారు. విద్యా విధానంపై విద్యార్థులతో సంభాషించి సబ్జెక్టులపరంగా కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది.

## పోలీసుల ఉక్కు పాదం

మొదటిపేజీ తరువాయి



గ్రామం, యర్రగుంట్ల మండలం పరిధిలో ఉన్నట్లు చెప్పారు జమ్మలమడుగు, ఎస్‌డిపిఓ టిడి యశ్వంత్ ఆద్వర్యంలో యర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ ఈశ్వరయ్య, ఎస్ఐలు ఎం.భాస్కర్ రెడ్డి, టీవీ ఎన్ చిరంజీవిలు ముద్దాయిలను పట్టుకొని, మినీ లారీని పరిశీలించ గా అందులో 44 ఎర్రచందనం దుంగలు ఉన్నాయని చెప్పారు జగనన్న కాలనీ వైపు నుండి 1 వ ముద్దాయి ఇంకా కొంత మంది మోటార్ సైకిల్ లో వస్తూ వుండగా వారి వెనకాల ఒక ట్రాక్టర్ వస్తూ వుండేదని పోలీస్ వారిని చూసి మోటార్ సైకిల్ లోని వ్యక్తులు మోటార్ సైకిల్ ను అక్కడే వదిలేసి పారిపోయారని చెప్పారు ట్రాక్టర్ డ్రైవర్ ను పట్టుకోని ట్రాక్టర్ ను పరిశీలించగా 40 ఎర్రచందనం దుంగలు ఉన్నాయన్నారు దూదేకుల భాషా జగనన్న కాలనీలో వున్న తన ఇంటి నందు మొత్తం 158 ఎర్రచందనపు దుంగలను నిలువ చేసి వాటిని అధిక లాభం కొరకు అమ్మడానికి రాత్రి వర్షం వచ్చి రోడ్డు తడిగా వున్నందున ట్రాక్టర్ లో తన ఇంటి నుండి లోడ్ చేసుకొని మినీ లారీలో లోడ్ చేయ డానికి పోతుండగా పట్టుకున్నారని తెలిపారు. దూదేకుల భాషా ఇంటిలో 74 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు ఈ ఎర్రచందనం దుంగలను పోరుమామిళ్ల, బద్వేల్ పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాతం నుండి తీసుకొచ్చి పోట్లదుర్తి గ్రామం, భాషా ఇంటిలో డంప్ చేసి అక్కడ నుండి చెన్నై కి తరలించే సమయంలో పట్టుబడ్డారని తెలిపారు ఈ సందర్భంగా ఎర్రగుంట్ల అర్బన్ పోలీసులను ఎస్పీ అభినందించారు.

## న్యాయం కోసం వెళ్తే న్యాయ విద్యార్థిపై దాడి

మొదటిపేజీ తరువాయి

పోలీసులకు పదే పదే ఫిర్యాదు చేస్తే పట్టించు కోవడం లేదన్నారు. మంగళవారం చిన్నప్ప వర్గీయలు భూ కబ్జా చేసి దుక్కి దున్నడానికి వచ్చి తమ పొలంలోకి ఆవులతో వస్తుంటే బాదితులు డైల్ 100 కు ఫోన్ చేశారని, పోలీసులు పొలం వద్దకు వచ్చి ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్ కు రమ్మనడంతో వీరనాగప్ప నాయుడు, కొడుకు నాగేశ్వర్ నాయుడు వెళ్ళి చిన్నప్ప భూ కబ్జా చేస్తుంటే తమరికి ఫిర్యాదు చేయాల్చి వచ్చిందని సీఐ శ్రీనివాస్ తో మాట్లాడారని,కబ్జా రాయుళ్లపై కేసు రిజిస్టర్ చేయాలని కోరగా న్యాయ విద్యార్థి నాగేశ్వర్ నాయున్ని సీఐ, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సెల్ ఫోన్ లాక్కొని, గట్టిగా అరుస్తూ చేయి చేసుకుని కొట్టి భయ బ్రాంతులకు గురిచేసారన్నారు. న్యాయవాది సమక్షంలోనే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన న్యాయ విద్యార్థిని కొట్టిన పోలీసులపై ఉన్నతాధికారులు విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని, బాదితుల తరపున సిపిఐ జిల్లా కార్యదర్శి సాంబ డిమాండ్ చేశారు. న్యాయ విద్యార్తిని కొట్టిన సీఐ, ఎస్ఐ, సిబ్బందిని సస్పెండ్ చేయాలన్నారు. అలాగే భూమిని కబ్జాచేసిన చిన్నప్ప, అతని వర్గీయులపై కేసులు వెంటనే రిజిస్టర్ చేసి న్యాయం చేయాలన్నారు. మరో మారు భూ వివాదం తలెత్త కుండా రెవిన్యూ అధికారులు సరి హద్దులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు పోలీసులు న్యాయం చేయకపోతే పోలీస్ స్టేషన్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మరి ఈ సంఘటనపై ఉన్నతాధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుచున్నారు.

## మోటారు బైకుల దొంగ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి




చేసి చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా 18 సంవత్సరాలు నిండని వారికి మోటరు బైకులు ఇవ్వరాదని సూచించారు. 18 సంవత్సరాలు నిండని వారు మోటారు బైకు నడిపితే ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీహరి, రైటర్ రామచంద్రయ్య, పోలీస్ కానిస్టేబుళ్ల బరకత్, మహీంద్రా, రామునాయక్‌లు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ని జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ జులై 4న దేశవ్యాప్తంగా జరిగే విద్యా సంస్థల బంద్ నీ జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నవీన్ తెలిపారు.బుదవారం నాడు విద్యా సంస్థల యజమాన్యాలు బంద్ కి సహకరించాలని కోరుతూ బంద్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షా నిర్వహణలో అక్రమాలు జరిగాయని స్వయానా కేంద్రమే ఒప్పుకుంది అన్నారు.కానీ సంభందిత భాద్యుల పై చర్యలు తీసుకోవడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది అన్నారు.దీని వలన 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైంది అన్నారు.%చీూ% పూర్తిగా విఫలం చెందింది అన్నారు.దీనికి భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖా మంత్రి రాజీనామా చేయాలని, మీరు పేపర్ లో జరిగిన అక్రమాలపై సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నీటి పరీక్ష నిర్వహణ రాష్ట్ర కేంద్రాలకే బాధ్యత ఇవ్వాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత కమిటీలు బందుకు పిలుపునివ్వడం జరిగింది. కావున ఇబ్బందులకు విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### అడల్ట్ బిసిజి టీకాలు 100 శాతం పూర్తిచేయాలి
### జిల్లా వైద్య అధికారి ఉమామహేశ్వర కుమార్



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. వాటిలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో ఉన్న టీకాల శీతలీకరణ, కాన్పుల గది,రోగులకు అందు సేవలు ఆరాతీశారు,అలాగే ఉపకేంద్రం తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలాగే ఇనగలూరు ఉపకేంద్రంలో కూడా జరిగే టీకాల సందర్శించారు, అక్కడి రికార్డులు, టీకాల కార్యక్రమం ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడల్ట్ బిసిజి టీకాలు 100 శాతం చేయాలని, అలాగే ఈ నెల మొత్తం అమలవుతున్న స్టాప్ డయేరియా కార్యక్రమం యందు 5 సం॥ల వయస్సు పిల్లలకు, తల్లులకు సమావేశాలు నిర్వహించి అతిసార వ్యాధిపై కల్గించాలన్నారు. ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వారిని ఉన్నత ఆసుపత్రులకు తరలించి. అతిసారవ్యాధి కారకం మరణాలు లేకుండా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మా, జిల్లా కమ్యూనిటీ అధికారి మునిరెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విష ప్రచారం మానుకోవాలి

### జరిగింది వేరు.. ప్రచారం చేసింది పేరు...
### ప్రభుత్వ కార్యక్రమానికి యూనిఫామ్ లేకుండా రావటం ఏమిటని ప్రశ్నించడం తప్ప
### చిన్నమండెం ఎస్ఐ పై విచారణ జరిపించాలి
### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పాలగిరి శ్రీనివాసరాజు



రాయచోటి, మేజరన్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణిపై వైసిపి సానుభూతి పరులు, వైసిపి సోషియల్ మీడియా చేస్తున్న విష ప్రచారం మానుకోవాలని భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి పాలగిరి శ్రీనివాస రాజు పేర్కొన్నారు. సోషియల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సతీమణి హరితమ్మ వెళ్తుంటే పోలీసులే అమ్మ మీరు ప్రజల్లోకి వెళ్తున్నారు మీ వెంట మేము వస్తావమ్మ అని చెబితే అధికారులపై గౌరవంతో గంట సేపు పాటు రోడ్డుపై ఎదురు చూసిన విషయం వైసిపి సోషియల్ మీడియాకు కనపడలేదా అని ప్రశ్నించారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యక్రమానికి యూనిఫాం లేకుండా సివిల్ దుస్తులతో రావడం ఏమిటని ప్రశ్నించడం తప్పా అని ప్రశ్నించారు. జరిగింది ఒకటి.. వైసిపి చేసింది మరోకటి అని అన్నారు. ఒక్క సారి మొత్తం వీడియోను చూస్తే ఏమి జరిగింది అనేది తెలుస్తుందన్నారు. ఇందులో ఎక్కడా కూడా దురుసు లేదు, అసభ్యత లేదు, ఆక్రోషం లేదు, కేవలం ప్రజలు ఎదురు చూస్తున్నారన్న ఆవేదనతో ప్రభుత్వం జీతాలు ఇస్తోంది, ఏ రాజకీయ పార్టీ ఇవట్లేదు, డ్యూటీ చెయ్యాలి అనడం తప్పా అన్నారు. పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టిన కుటుంబం మండిపల్లి కుటుంబం అని గుర్తు చేశారు. ఇకపోతే ఎన్నికలోస్తే రాముడికి అండగా ఊరు, వాడ అలుపెరగక నడిచిన సీతమ్మ రామా హరితమ్మ అని చెప్పుకోచ్చారు. అధికారంలో ఉన్న లేకపోయినా నమ్ముకున్న వారికి అండగా నిలిచిన కుటుంబం మండిపల్లి కుటుంబం అన్నారు. అంతే కాకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి మంత్రి సతీమణిపై అసత్య ప్రచారాల చోటు చేసుకోవడానికి కారణమైన చిన్నమండెం ఎస్ ఐ పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవ్




పులివెందుల మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ్ కార్యక్రమాన్ని స్థానిక నారాయణ పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం చెన్నకేసవ రాజు పాల్గొని మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, చెట్లను పెంచడం వలన కాలుష్యాన్ని నిర్మూలించవచ్చని, చెట్లను పెంచడం వలన వర్షాలు కురుస్తాయని, మనకు ప్రాణవాయువు దొరకడమే కాక పక్షులు, వన్యప్రాణుల మనుగడకు చెట్లు ఎంతగానో దోహదపడుతాయని వివరించారు అనంతరం విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంనుండి విద్యార్థులు ర్యాలీలో ప్లకార్డులు పట్టుకుని చెట్లని పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేసుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పించారు,అనంతరం విద్యార్థులు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యల్. సునీతా రెడ్డి, సాఫ్టుస్కిల్స్ సంతోష్, హై స్కూల్ కోఆర్డినేటర్ వినోద్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## ఏఐటియుసి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళగ్రామ పంచాయతీ, రంగసముద్రం పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు ఎఐటియూసి ఆధ్వర్యంలోఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ లు మాట్లాడుతూ పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలలో గత 15 సం"లు పైబడి కార్మికులుగా కొనసాగుతున్నారన్నారు. ఆన్ లైన్ టెండర్ల ద్వారా కార్మికులను పంచాయతీలో నియా మకం చేసుకుని కొనసాగిస్తున్నారన్నారు. కానీ ఇటీవల దళారుల తాకిడి ఎక్కువైందని,వీరు వన్ సైడ్ టెండర్ తో కార్మికుల కుటుంబాలను రోడ్ల పాలు చేస్తున్నారన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా సంవత్సరాల తరబడి కార్మికులు పనిచేసిన,చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాజకీ నాయకుల వేధింపులు భరిస్తూ, దుమ్ము, ధూళి వలన అనారోగ్య సమస్యలు తెచ్చుకొని రకరకాల అంటూ వ్యాధులతో అల్లాడుతున్నారన్నారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకపోవడం, పియఫ్, ఈయస్ సౌకర్యంలేక పోవడం, కార్మికులకు సంవత్సరానికి నాలుగు జతల బట్టలు,గ్లౌజులు,సబ్బులు, శానిటేషన్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రిలేదీక్షలు చేపడతామన్నారు. అనంతరం ఇంచార్జ్ ఈవోపీఆర్డి రాజీవ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షకార్యదర్శులు సఫా, పిరయ్య, పంచాయతీ కార్మికులు నాగేష్, తిరుపాలు,కొండయ్య,, ఓబులమ్మ, నరేంద్ర, ఆంతోని, చిన్నక్క, మధు, దానం తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మల్లెమాల సేవలు మరువలేనివి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: మల్లె మాల సేవలు మరువలేనివని, వైద్యునిగా, సాహితీకారునిగా, సంఘసేవకునిగా, ఆధ్యాత్మిక సంస్థల సంచాలకులుగా డా॥మల్లెమాల వేణుగోపాల్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని యోగి వేమన పాలక మండలి సభ్యులు, వై.ఎస్.ఆర్. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. డా॥ మల్లెమాల వేణుగోపాల్ రెడ్డి మొదటి వర్ధంతిని పురస్కరించు కొని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఆధ్వ ర్యంలో బుధవారం ఆయన సంస్మరణ సభను నిర్వహించింది. తొలుత మల్లెమాల చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘంతో కలసి సభను నిర్వహించామని తెలిపారు. నిరంతరం వైద్యసేవలందిస్తూనే సాహిత్య రంగాన్ని వదలకుండా అనేక రచనలు చేశారని చెప్పారు ఎంతో మంది యువ రచయితలకు మార్గదర్శకులయ్యారని అన్నారు కవిగా, కథకునిగా, నవలాకారునిగా సుప్రసిద్ధులైన మల్లెమాల ఆవలిగట్టు నవల, జ్వలనం కథాసంపుటి ప్రసిద్ధమైనవని చెప్పారు చచ్చేమి సాధిస్తావు మొదలైన నాటకాలు కూడా రాశారని అన్నారు కొండూరు జనార్ధన రాజు మాట్లాడుతూ వేణుగోపాల్ రెడ్డి గతంలో జానమద్ది హనుమచ్ఛాస్త్రితో కలసి కడప జిల్లా రచయితల సంఘం ఆవిర్భావానికి కృషిచేశారని ఆ సంస్థకు ఎన్నో ఏళ్ళు అధ్యక్షునిగా ఉండి ప్రసిద్ధులైన కవులను, రచయితలను కడపకు రప్పించి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు చేశారని అన్నారు. డా॥ వెల్లాల వేంకటేశ్వరాచారి మాట్లాడుతూ సాహిత్య అకాడమీ సభ్యులుగా, అధికార భాషా సంఘం సభ్యులుగా ఆయన తెలుగు భాష, సాహిత్యాలకు సేవలందించారని, కడపలో రాజీవ్ విద్యా కేంద్రాన్ని స్థాపించి ఆధ్యాత్మిక ప్రగతికి తన వంతు కృషిచేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మూల అయ్యావారు రెడ్డి, డేవిడ్, విజయ్, సతీష్, గొబ్బూరి కోటేశ్వరరావు, బాబు, జ్యోతి జార్జి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి బెటాలియన్ తరలింపు వెంటనే ఆపాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఎన్‌సిసి బెటాలియన్ క్యాంపును తిరుపతికి తరలించడం అన్యాయమని తక్షణమే తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు బుధవారం యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఏబీసీ సర్టిఫికెట్స్‌ను వెంటనే విడుదల చేయాలి 2023-24 ఎన్రోల్మెంట్ కొనసాగించాలని డిమాండ్ చేశారు అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరారు. ప్రతి సంవత్సరం ఎన్‌సిసిలో జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులు రెండు వేల మంది చేరుతున్నారని తెలిపారు. కడపలో ఉన్న బెటాలియన్ తిరుపతికి తరలించడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు ఎప్పుడు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినా కడప కు చెందిన వాటిని ముఖ్య మంత్రి చంద్రబాబు తన సొంత జిల్లా కు తరలించుకు పోవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో కూడా కడప నగరానికి 70 టౌన్ సర్వీసు బస్సులు మంజూరైన నేపద్యంలో చంద్రబాబు రాగానే వాటిని తరలించుకు పోయారని వాపోయారు. కడప ప్రజలు మనుషులు కాదా అని ప్రశ్నించారు టిడిపి ప్రభుత్వం ఇలాంటి తప్పుడు అన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేక పోతే విద్యార్థులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దిగ్విజయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## వాలంటీర్ల వ్యవస్థ కంటే మెరుగైన ఫలితాలు

## టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్

మదనపల్లె,మేజర్న్యూస్ : వాలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీ జరగదని గత వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని,కానీ అదంతా వైసిపి వారి ఎత్తుగడ అని వారు లేకుండానే పింఛన్లు పంపిణీ ఓకే రోజు 95 శాతం పూర్తి చేయడం సీఎం చంద్రబాబునాయుడు అపార అనుభవం ద్వారానే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లె సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమం అంటే తెలుగుదేశం పార్టీ ,తెలుగుదేశం పార్టీ అంటే సంక్షేమమని, తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం సాధ్యమని ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు రూ.4 వేల రూపాయల పించనుతోపాటు ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించిన రూ.మూడు వేల కలిపి రూ.7 వేల రూపాయలు ఇవ్వడం చరిత్రలో మిగిలిపోతుందన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు,ఎమ్మెల్యేలు లబ్ధిదారుల దగ్గరకు వెళ్ళి పంపిణీ చేయడం దేశ చరిత్రలో ప్రప్రథమన్నారు.నాడు స్వర్గీయ ఎన్టీఆర్ రూ.35 రూపాయలతో ప్రారంభించగా,దానిని చంద్రబాబునాయుడు సిఎం అయిన తరువాత రూ.45 ఒకసారి,75 ఒకసారి పెంచడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రూ.200 పెంచగా తిరిగి చంద్రబాబునాయుడు సిఎం అయిన వెంటానే రూ.వెయ్యికి పెంచడం,మళ్ళీ చంద్రబాబునాయుడే రూ.రెండు వేలకు పెంచడం జరిగిందన్నారు.తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వంలో సంవత్సరానికి కేవలం రూ.250 చొప్పున మాత్రమే పెంచి పించనుదారులకు ఐదు సంవత్సరాలలో




సుమారు రూ.37 వేల రూపాయలు నష్టం చేకూర్చారని ఆరోపించారు. మదనపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాష సోమవారం ఒక్క రోజే 120 చోట్ల పించను పంపిణీ చేసి రికార్డు సృష్టించాడని ఆయన కొనియాడారు. మదనపల్లె రూరల్,మదనపల్లె మున్సిపాలిటీ,నిమ్మనపల్లె,రామసముద్రం మండలలో 60 చోట్ల పించను పంపిణీ చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ బాష బయలుదేరితే 120 చోట్ల పంపిణీ చేయడం ఆయన ఓపికకు నిదర్శనమన్నారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు అన్వర్ బాష,ప్రభాకర్,జింకల నరసింహులు, నాగరాజు, బద్రీనాథ్, రామాంజులు నాయుడు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ



ఒంటిమిట్ట, మేజర్న్యూస్ : కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఈవోపీఆర్డి కుమార్ రంగయ్య, ఎంఈఓ జి .వెంకటసుబ్బయ్య తనిఖీ చేసి డయేరియా వ్యాధిపై విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య లోపం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమల వల్ల డయేరియా వ్యాధి వస్తుందని కావున ఉపాధ్యాయులు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సీజన్లో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రధానంగా ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సక్రమంగా విధులకు హాజరుకావాలని మంచి అలవాట్లు క్రమశిక్షణ మంచి విద్యను విద్యార్థులకు బోధించాలని లేనిపక్షంలో శాఖపరంగా తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర వసతిగృహాన్ని వారు తనిఖీ చేసి పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందితో మాట్లాడడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్యాల దృష్ట్యా హాస్టల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేనిపక్షంలో ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం కాసేపు హాస్టల్లోని విద్యార్థులతో సౌకర్యాల పరంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాను అరికట్టడంలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి : మున్సిపల్ కమిషనర్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ రూరల్: జమ్మలమడుగు నగర పంచాయతీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డయేరియాని అరికట్టడంలో ముందస్తు చర్యలలో భాగంగా ఈరోజు ప్రొద్దుటూరు రోడ్డున ఉన్నటువంటి గవర్నమెంట్ జూనియర్ బాయ్స్ హాస్టల్ మరియు గవర్నమెంట్ బాయ్స్ హాస్టల్ రెండిటినీ తనిఖీ చేయడం జరిగినది. సదరు తనిఖీలలో నీటి సరఫరా మరియు పారిశుధ్యం పై సంబంధిత వార్డెన్ లకు హెచ్చరికలు జారీ చేసి జాగ్రత్త పాటించవలసినదిగా ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.ప్రమోద్ కుమార్ డి.ఈ.ఈ బాల మల్లేశ్వర్ మరియు ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది.

## అన్ని దానాలలో రక్తదానం మిన్న

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: అన్ని దానాలలో రక్తదానం మిన్న అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మహ్మదీయ కాలనీలో 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ నివాసంలో నిర్వహించిన ఆయన జన్మదిన వేడుకలలో శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ ఎమ్మెల్యే ను ఘనంగా గజమాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కు గౌస్ అందజేశారు. కౌన్సిలర్ గౌస్ మిత్రబృందం గౌస్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిభిరం ఏర్పాటు చేయగా, ఈ శిబిరంలో గౌస్, దాదాపు మరో 50 మంది రక్తదానం చేసి, మహమ్మద్ గౌస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త పల్లి సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, మునీర్, టిడిపి నాయకులు బచ్చల ప్రతాప్ కుమార్ మున్నా, గౌస్, మెట్టు పల్లి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, తదితర నాయకులు పాల్గొని గౌస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ సంఘాల పేరుతో ప్రజలను బెదిరిస్తున్న బోడెం రాజశేఖర్

కురబలకోట,మేజర్ న్యూస్ : తాను బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నని నేను అనుకుంటే మిమ్మల్ని ఏమైనా చేయగలనంటూ మదనపల్లి కి చెందిన బోడెం రాజశేఖర్ బెదిరిస్తున్నాడని ఎగవ రేగడకు చెందిన కృష్ణప్ప తెలిపారు.. మా అన్నదమ్ములం కలిసి కొంత ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నాం. మా అన్న జయరాం మొత్తం నాకే కావాలని దౌర్జన్యం చేస్తున్నాడన్నారు. అతనికి వత్తాసుగా రాజశేఖర్ తాను అనుకుంటే ఏమైనా చేస్తానని పరుస పదజాలంతో దూషిస్తున్నాడన్నారు. అతడు ఫోన్ చేసి ముదివేడు పోలీస్ లతో మాట్లాడుతున్నానని అనరాని మాటలు అంటున్నారని తెలిపారు. ఇతనికి సంబంధం లేకపోయినా నాభూమి సాగు చేసుకొనుటకు అడ్డంకి కలిగిస్తున్నాడని వాపోయారు..బీసీ సంఘాల పేరు తో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఇతని పై పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు..

## 11 అజెండాలు.. 5 నిమిషాలతో ముగింపు

### రాజంపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తీరు



రాజంపేట, మేజర్న్యూస్ : రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చాలా విచిత్రంగా జరిగింది. ఈ సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. అయితే కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన వెంటనే 11 అజెండాలతో తయారు చేసిన అభివృద్ధి పనుల వివరాలను చది వారు. అనంతరం ఎమ్మెల్యే ఆకేపాటి రాజంపేట మునిసిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంత మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని చెబుతూ నాలుగు మాటల్లో ప్రసంగాన్ని ముగించారు. తర్వాత టిడిపి వార్డు కౌన్సిలర్లు తమకు తెలియకుండా అన్నా క్యాంటీన్ పనులను ఎవరికి అప్పగించారని మున్సిపల్ డి ఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి కి పనులు అప్పగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. పనులు జరుగుతు న్నాయి మేమే వేరే వాళ్ల దగ్గర చేపిస్తున్నాం అని సమాధానం ఇస్తూ సమావే శాన్ని ముగించేశారు. దీంతో కౌన్సిల్ సమావేశానికి హాజరైన వారందరూ వెన్ను తిరిగి వెళ్ళిపోయారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

కలికిరి మేజర్న్యూస్ : కలికిరి మండలంలోని మర్రికుంటపల్లి గ్రామపంచాయతీ సచివాలయాన్ని ఎంపీడీవో రామకృష్ణ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులు పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమయపాలన పాటించాలని, వచ్చినటువంటి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సర్పంచి సిబ్బంది సమన్వయం తో అభివృద్ధికి దోహదపడాలని, గ్రామంలో పారిశుద్ధం మంచినీటి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ రెడ్డి రామ్ పాల్గొన్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468

# స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

– అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా నందగోపాల్,కృష్ణారెడ్డిల ఎంపిక




మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం,నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ప్రెసిడెంట్ నందగోపాల్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి వెల్లడించారు. మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్‌లో సమావేశమై నూతన కమిటీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నందగోపాల్,వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గత నెల 26న మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని,ఈ సమావేశానికి 207 మంది సభ్యులు హాజరు కావడం జరిగిందని,ఈ సందర్భంగా పాత కమిటీ 10 సంవత్సరాలుగా ఎలాంటి సర్వసభ్య సమావేశాలు నిర్వహించలేదని, ఇష్టాను సార నిర్ణయాలు తీసుకుని కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇందుకు కారణమైన పాత కమిటీ రద్దు చేస్తూ నూతన కమిటీ ఎన్నిక చేయ డం జరిగిందని వివరించారు. కోర్టుల చుట్టూ తిరగడం వలన కార్మికులకు ఇప్పటికే చాలా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.పాత కమిటీ వారు రికార్డులను అప్పగించి గౌరవప్రదంగా తప్పుకోవాలని కోరారు.ఇక నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎస్.నందగోపాల్,ఉపాధ్యక్షుడు యం.క్రిష్ణారెడ్డి,అడ్వైజర్ వి.సదాశివ రెడ్డి,జనరల్ సెక్రటరీ జి.భాస్కర్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలు యస్.సుధాకర్ రెడ్డి, జి.రామసుబ్బారెడ్డి, యం.చెన్నారెడ్డి, ఇ.శివమల్లప్ప నాయుడు, యం.కె. మునిరత్నం, యం.భాస్కర్ రెడ్డి, కోశాధికారి కె.రవి చంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇసుక అక్రమ రవాణా : ఏఐటీయూసీ



నిమ్మనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజక వర్గంలో రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.నిమ్మనపల్లి ప్రాజెక్టు ఏరు నుంచి ప్రతి రోజూ టిప్పర్లతో ఇసుకను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమార్గాన మదనపల్లికి తరలించి ఇసుకాసురులు లక్షల రూపాయలు గడిస్తున్నారని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, భూగర్భ జలాలు పెంపొందించడానికి కృష్ణ చేయాల్సిన అధికారులు ఎందుకు టిప్పర్ల జోలికి పోవడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు.మదనపల్లి రూరల్ వేంపల్లె సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ నుంచి ఇసుకను ట్రాక్టర్లతో తరలించుకుపోతున్నారని అక్రమఇసుక రవాణాపై అధికారులు తక్షణమే స్పందించి ఎలాంటి అను మతులు లేకుండా అక్రమార్గాన తరలిస్తున్న ఇసుక టిప్పర్లు,ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులపై పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# టిడిపి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డిని కలిసిన యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందులలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తో సమావేశమైన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు వెన్నపూస అరవింద నాథ్ రెడ్డిలు కలవడం జరిగింది. ఈ సమావేశంలో రెడ్డి సామాజిక వర్గంలో అనేకమంది పేద రెడ్లు పడుతున్న ఇబ్బందుల గురించి తెలియచేయటం జరిగింది. రెడ్డి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించటం జరిగింది. తెలియచేసి ఇంక రాష్ట్రంలో రెడ్డి జాతి అభివృద్ధికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. రెడ్డి జాతిలో అనేకమంది యువకులు నిరు ద్యోగులుగా ఉన్నారని, వాళ్లకు భరోసా ఇవ్వాలని కోరడం జరిగింది. పులివెందుల పట్టణంలో భారతదేశ మొట్టమొదటి స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం ఏర్పాటు కొరకు సహకరించవలసిందిగా కోరడం జరిగింది. విగ్రహ ఏర్పాటులో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేద్దాం.. పర్యావరణాన్ని రక్షించుకుందాం

## మండల విద్యాధికారి రామనాయుడు



పులివెందుల మేజర్ న్యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేద్దాం..పర్యావరణాన్ని రక్షించుకుందాం..అని పులివెందుల మండల విద్యాధికారి 'రామానాయుడు' పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని.. పురస్కరించుకొని జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల,ఇస్లాంపురం, పులివెందుల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పులివెందుల మండల విద్యాధికారి 'రామానాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ పర్యా వరణం, వన్యప్రాణులు మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే హానికరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడం. జూలై 3న, ప్లాస్టిక్ బ్యాగ్‌ల వినియోగాన్ని తగ్గించడాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచ మంతా అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం' ముఖ్య ఉద్దేశమని.. నిత్య జీవనంలో భాగమైన ప్లాస్టిక్ సంచులు వదులుకోకుంటే భావితరాలకు పెనుముప్పేని,పర్యావరణానికి, మానవాళి మనుగడకు ప్లాస్టిక్ సంచుల వినియోగం పెద్ద సవాల్‌గా మారిందని ప్రతి బాధ్యతాయుతంగా ప్లాస్టిక్ సంచు లను నిషేధించాలని కోరారు. వాటిలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు 'బండి సుధాకర్ రెడ్డి' మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడితే మన భవిష్యత్‌లో ప్రజలు విపత్కర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. నేడు మనిషి జీవితంలో ప్లాస్టిక్ ఓ భాగంగా మారిపోయింది. వినియోగం నానాటికీ పెరిగిపోయిందని, దీంతో ఇప్పటికే వాతావరణంలో ప్రమాదకర మార్పులు చోటు చేసుకుంటున్నాయని, భూతాపం పెరిగిపోతోందని వర్షాలు కూడా సక్రమంగా పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఆవేదన వ్యక్తం పరిచారు. ఇప్పటికైనా మార్పురాకుంటే జీవకోటి మనుగడ కష్టం అన్నారు. ప్లాస్టిక్ సంచులు వాడకం పర్యావరణం, జీవరాశులకు జరిగే నష్టాన్ని అవగాహన కల్పిస్తూ చేసిన ప్రదర్శనలు ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు సనావుల్లా, ఫిర్దోస్ జహాన్‌లను, విద్యార్థులను మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు అబ్దుల్ లతీఫ్, యూనస్, మహమ్మద్ ఇక్బాల్, ప్రహ్లాద విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ



ఖాజీపేట మేజర్ న్యూస్ జూలై 4న జరిగే విద్య సంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ ఖాజీపేట మండల నాయకులు అభినయ్ పేర్కొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని విచిన్నం చేస్తుందన్నారు కేంద్రం రాష్ట్రం విద్యాహక్కు లను కాలరాస్తూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు ఎన్.టి.ఏ లాంటి సంస్థలను రద్దు చేయాలని నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు నీట్ పరీక్ష రద్దు పై నైతికంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని పాఠశాలలు మూసి వేయడాలను ఆపాలని పీ.హెచ్.డి అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్నా పరీక్షల్లో నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని పెరుగు తున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లను పెంచి విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు నాగరాజు పాల్గొన్నారు

# ఘనంగా పదవి విరమణ చెందిన ఉపాధ్యాయునికి సన్మానం



సుండుపల్లె మేజర్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తూ రేపు పదవీ విరమణ చేయబోతున్న మేకల రామచంద్రయ్య కి ప్రధానోపాధ్యాయులు వి జయన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి యొక్క స్నేహితులు బంధువర్గము మరియు కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు 40 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యావం తులని అద్భుతంగా తీర్చిదిద్ది పదవీవిరమణ చేస్తున్న రామ చంద్రయ్య ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని వక్తలు కొనియాడారు ఆయన జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని అందరూ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంఈవోలు వెంకటేష్ నాయక్ రవీంద్ర నాయక్ మరియు పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు శ్రీనివాస రాజు జీకే రాచపల్లి హెచ్ఎం సుమలత మరియు బి కోడూరు మండల ఎంఈఓ సునీల్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ఎర్రగుంట్ల గంగమ్మ జాతర

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శివపురం రోడ్డులో గల స్థానిక ప్రజల ఆరాధ్య దైవం ఎర్రగుంట్ల గంగమ్మ జాతర స్థానిక ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఉదయం గంగమ్మకు ప్రత్యేక పూజలు, అర్చనలు , అభిషేకాలు నిర్వహించి అనంతరం తంబళ్లపల్లె పురవీధుల్లో గంగమ్మ తల్లిని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె మండల కేంద్రంలోని మహిళలు భక్తి శ్రద్దలతో పెద్ద ఎత్తున దీలు బాణాలు ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించి దీలు బాణాలు సమర్పించారు. సాయంత్రం చాందిని బండ్ల మెరవణులు , విద్యుత్ దీపాలంకరణ, బాణసంచా పేలుళ్లు తో పాటు చెక్క భజనలు, కోలాటాలు, ప్రత్యేక వాయిద్య బృందాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# యువకుని ఆత్మహత్య



పెండ్లిమర్రి మండలం పాత సంగటి పల్లి గ్రామానికి చెందిన బాలయ్య గారి. మల్లికార్జునరెడ్డి (తల్లి గంగమ్మ ,తండ్రి వెంకట సుబ్బారెడ్డి) గత మూడు రోజుల క్రితం పెండ్లిమర్రి దగ్గరలోని వెయ్యి నూతుల కోన అటవీ ప్రాంతంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. ఇతను, తల్లి, తమ్ముడు ముగ్గురు కలిసి వెల్లటూరు స్థానిక పెట్రోల్ బంక్ ప్రక్కన హోటల్ నడుపుకుంటున్నారు. ఈ అబ్బాయికి చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచి సౌమ్యుడుగా పేరుంది. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. స్థానిక పోలీసు అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు కేజీ టు పీజీ విద్యాసంస్థలు బంద్

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: నేడు జరిగే కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వైవీయూ లో గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య నేతలు పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కార కోసం, నేటి పరీక్షలు తిరిగి నిర్వహించాలని కేజీ టు పీజీ విద్యాసంస్థల భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. నెట్, నీట్ పేపర్ లీకేజి ఘటనపైన న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఎన్‌టి ఏసంస్థను రద్దు చేయాలని దానికి సంబంధించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో నేడు గురువారం దేశవ్యాపితంగా కేజీ టు పీజీ విద్యాసంస్థలు బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ రాష్ట్ర నాయకులు పవన్, మారుతి పాల్గొన్నారు